ఈ పుస్తకాన్ని చదివి ఇతరులకు అందచేయండి

ఫోన్ : 98857 34422, 98495 58943

# دلائل التوحيد

## ఏకదైవారాధన సాక్ష్యాధారాలు

٥٠ سؤالًا وجوابًا في العقيدة

అల్లాహ్ పై (యందు)

విశ్వాసాన్ని గురించి '50' ప్రశ్నలు జవాబులు

تا ليف شيخ الاسلام

الامام/محمد بن سليمان التميمي. رحمه الله

రచయిత

ముహమ్మద్ బిన్ సులైమాన్ అత్తమీమీ

అనువాదం :

ముహమ్మద్ జాకిర్ ఉమ్రీ

DARUL GASEM

*For Publishing & Distribution*

Saudi Arabia P.O.Box - 6373, Riyadh - 11442

Tel : 4775311 Fax : 2774432

***Note for Sale - FREE Distribution***

## బిస్మిల్లాహిర్రహ్మానిర్రహీమ్

★1. ప్రశ్న : మానవుడు తప్పనిసరిగా తెలుసుకోవలసిన మూడు ప్రాథమిక సూత్రాలు ఏవి ?

జవాబు : మానవుడు తప్పనిసరిగా తన ప్రభువును గురించి, తన ధర్మాన్ని గురించి, తన ప్రవక్తను గురించి తెలుసు కోవాలి.

★2. ప్రశ్న : మీ ప్రభువు ఎవరు ?

జవాబు : మా ప్రభువు **అల్లాహ్** ఆయన తన అనుగ్రహాల ద్వారా విశ్వాన్ని సంరక్షిస్తున్నాడు. ఇంకా ఆయనే ఆరాధ్యుడు. ఆయన తప్ప ఆరాధ్యులెవరూ లేరు. దీనికి సాక్ష్యం అల్లాహ్ యొక్క ఈ ఆదేశం

### అల్‌హమ్‌దు లిల్లాహి రబ్బిల్ ఆలమీన్

''సమస్త స్తోత్రాలు అల్లాహ్ కొరకే. ఆయన సకలలోకాలకు ప్రభువు.'' అల్లాహ్ తప్ప ఇతరులందరూ విశ్వంగా పరిగణించబడతారు. నేను కూడ విశ్వంలోని ఒక భాగాన్నే.

★3. ప్రశ్న : ప్రభువు అంటే ఎవరు ?

జవాబు : ప్రభువు అంటే యజమాని, ఆరాధ్యుడు తన ఇష్ట ప్రకారం చేసేవాడు. ఆయనే ఆరాధనకు అర్హుడు.

**★4. ప్రశ్న** : మీరు మీ దైవాన్ని ఎలా గుర్తిస్తారు ?

జవాబు : మాదైవాన్ని మేము ఆయన సృష్టితాలను బట్టి, సూచనలను బట్టి గుర్తిస్తాము. ఆయన సూచనలు రాత్రి, పగలు, సూర్యుడు చంద్రుడు మొదలైనవి ఆయన సృష్టితాలు సప్తాకాశాలు. వాటిలో ఉన్నవి. ఏడు భూములు వాటిలో ఉన్నవి ఇంకా భూమ్యాకాశాల మధ్య ఉన్నవి.
దీనికి సాక్షాధారం అల్లాహ్ ఆదేశం.

وَمِنْ اٰيٰتِهِ الَّيْلُ وَالنَّهَارُ وَالشَّمْسُ
وَالْقَمَرُ ۭ لَا تَسْجُدُوْا لِلشَّمْسِ وَلَا لِلْقَمَرِ وَاسْجُدُوْا
لِلّٰهِ الَّذِيْ خَلَقَهُنَّ اِنْ كُنْتُمْ اِيَّاهُ تَعْبُدُوْنَ ۝



ఆయన సూచనలలో రాత్రీ, పగలు, సూర్యుడు, చంద్రుడు ఉన్నాయి. మీరు సూర్యునికి గాని, చంద్రునికి గాని సాష్టాంగ ప్రమాణం చేయకండి. వాటిని సృష్టించిన అల్లాహ్ కే సాష్టాంగ ప్రమాణం చేయండి. ఒకవేళ మీరు ఆయన్నే ఆరాధించే వారైతే.''

(హామీమ్ అస్సజ్దా - 37)

اِنَّ رَبَّكُمُ اللّٰهُ الَّذِيْ خَلَقَ السَّمٰوٰتِ وَالْاَرْضَ
فِيْ سِتَّةِ اَيَّامٍ ثُمَّ اسْتَوٰى عَلَى الْعَرْشِ ۣ يُغْشِي
الَّيْلَ النَّهَارَ يَطْلُبُهٗ حَثِيْثًا ۙ وَّالشَّمْسَ وَالْقَمَرَ
وَالنُّجُوْمَ مُسَخَّرٰتٍۢ بِاَمْرِهٖ ۭ اَلَا لَهُ الْخَلْقُ وَالْاَمْرُ ۭ
تَبٰرَكَ اللّٰهُ رَبُّ الْعٰلَمِيْنَ ۝

వాస్తవంగా మీ ప్రభువు 'అల్లాహ్' యే ఆయన ఆకాశాలను, భూమినీ ఆరు దినాలలో సృష్టించాడు. తరువాత తన సింహాసనాన్ని అలంకరించాడు. రాత్రిని పగటిపై కప్పివేస్తాడు. ఆ తరువాత పగలు, రాత్రి వెంట పరుగు తీస్తూ ఉంటుంది. ఇంకా ఆయన సూర్యుణ్ణి, చంద్రున్ని నక్షత్రాలను పుట్టించాడు. అన్నీ ఆయన ఆదేశాలకు కట్టుబడి ఉన్నాయి. గుర్తుంచుకోండి. ఈ సృష్టి ఆయనదే, దానిపై ఆధిపత్యమూ ఆయనదే, అల్లాహ్ అనంతమైన శుభాలు కలవాడు సకల లోకాలకు ప్రభువు

(అల్ ఆరాఫ్ - 54)

★5. ప్రశ్న : మీ ధర్మం ఏది ?

జవాబు : మాధర్మం ఇస్లామ్. దాని అర్థం 'అల్లాహ్' కు విధేయత మరియు ఆజ్ఞాపాలన. దీనికి సాక్ష్యం అల్లాహ్ ఆదేశం.

اِنَّ الدِّيْنَ عِنْدَ اللّٰهِ الْاِسْلَامُ ۣ

నిస్సందేహంగా అల్లాహ్ వద్ద ఆమోదయోగ్యమైన ధర్మం కేవలం ఇస్లాం మాత్రమే. (ఆలి ఇమ్రాన్ - 19)

ఇంకోచోట అల్లాహ్ ఆదేశం :

وَمَنْ يَّبْتَغِ غَيْرَ الْاِسْلَامِ دِيْنًا فَلَنْ يُّقْبَلَ مِنْهُ ۚ وَهُوَ فِي الْاٰخِرَةِ مِنَ الْخٰسِرِيْنَ ۝

ఎవరైనా ఇస్లామేతర ధర్మాన్ని అవలంభిస్తే ఎంత మాత్రం స్వీకరించబడదు. వారు తీర్పు దినం నాడు నష్టానికి గురవుతారు. (ఆలి ఇమ్రాన్ - 85)

మరోచోట అల్లాహ్ ఆదేశం :

اَلْيَوْمَ اَكْمَلْتُ لَكُمْ دِيْنَكُمْ وَاَتْمَمْتُ عَلَيْكُمْ نِعْمَتِيْ وَرَضِيْتُ لَكُمُ الْاِسْلَامَ دِيْنًا ۚ

ఈనాడు నేను మీ కోరకు మీ ధర్మాన్ని పరిపూర్ణం గావించాను. మీపై నా అనుగ్రహాన్ని పూర్తి చేసాను. మీ కొరకు ఇస్లాంని ధర్మంగా సమ్మతించాను. (అల్‌మాయిదహ్ - 3)

★6. ప్రశ్న : ఇస్లామ్ మతం ఎన్ని ధర్మములపై ఆధారపడి ఉన్నది ?

జవాబు : ఇస్లామ్ ఐదు (5) ధర్మములపై ఆధారపడి ఉన్నది. (1) **'అల్లాహ్'** తప్ప వేరే ఆరాధ్యుడు లేడని, ముహమ్మద్(స) **'అల్లాహ్'** యొక్క దాసులని, ప్రవక్తయని సాక్ష్యం ఇచ్చుట. (2) నమాజును స్థాపించుట, (3) జకాత్ చెల్లించుట. (4) రమజాన్ నెల ఉపవాసములుండుట, (5) బైతుల్లాహ్ 'హజ్' చేయుట (ధనపరంగా, ఆరోగ్యపరంగా శక్తిగలవారు)

★7. ప్రశ్న : 'ఈమాన్' అంటే ఏమిటి ?

జవాబు : అల్లాహ్‌ను, ఆయన దూతల్ని, ఆయన గ్రంథాలను ఆయన ప్రవక్తల్ని, పరలోక తీర్పుదినాన్ని, అదృష్టాన్నీ దురదృష్టాన్నీ విశ్వసించుట (నమ్ముట). దీనికి సాక్ష్యం అల్లాహ్ ఆదేశం

اٰمَنَ الرَّسُوْلُ بِمَآ اُنْزِلَ اِلَيْهِ مِنْ رَّبِّهٖ وَالْمُؤْمِنُوْنَ ۚ كُلٌّ اٰمَنَ بِاللّٰهِ وَمَلٰٓئِكَتِهٖ وَكُتُبِهٖ وَرُسُلِهٖ ۣ



ప్రవక్త తనపై తన ప్రభువు తరపు నుండి అవతరించిన దాన్ని విశ్వసించాడు విశ్వాసులు కూడా దానిని హృదయపూర్వకంగా స్వీకరించారు. వారంత అల్లాహ్‌ను, ఆయన దూతలను, ఆయన గ్రంధాలను. ఆయన ప్రవక్తలను విశ్వసిస్తారు. (అల్‌బఖరహ్ - 285)

★8. ప్రశ్న : ఇహ్‌సాన్ అంటే ఏమిటి ?

జవాబు : ఇహ్‌సాన్ అంటే సత్కార్యాలు మంచి పనులు, ఉపకారం చేయుట ఒక హదీసులో ఇలా ఉంది, 'మీరు 'అల్లాహ్' ను చూస్తున్నట్టు. ఆరాధించాలి, కాని ఒక వేళ మీరు ఆయన్ని చూడలేక పోతే ఆయన మిమ్మల్ని చూస్తున్నాడు అని భావించాలి . దీనికి సాక్ష్యంగా అల్లాహ్ ఆదేశం.

اِنَّ اللّٰهَ مَعَ الَّذِيْنَ اتَّقَوْا وَّالَّذِيْنَ هُمْ مُّحْسِنُوْنَ ۝

నిస్సందేహంగా అల్లాహ్ భీతిగలవారితో (భయం), పుణ్యాత్ములతో ఉన్నాడు. (అన్నహల్ - 128)

★9. ప్రశ్న : మీ ప్రవక్త ఎవరు ?

జవాబు : మా ప్రవక్త ముహమ్మద్ బిన్ అబ్దుల్లాహ్ బిన్ అబ్దుల్ ముత్తలిబ్ బిన్ హాషిమ్. బనూహాషిమ్ ఖురైష్ వంశానికి చెందిన ఒక కుటుంబం. ఖురైష్‌కి కనానాతో సంబంధం ఉంది. వీరు అరబ్బులకు చెందినవారు. అరబ్బులందరూ ఇస్మాయీల్ (అ) సంతానమే, ఇస్మాయీల్, ఇబ్రాహీమ్ (అ) కుమారుడు ఇబ్రాహీమ్ (అ), నూహ్ (అ) కుమారుడు అల్లాహ్ (త) వీరందరిపై శాంతి శుభాలను కురిపించుగాక.

★10. ప్రశ్న : ఏ విషయాల ద్వారా 'ప్రవక్త' పదవి లభించింది. ?

జవాబు : ''ఇఖ్‌ర'' మరియు సూరే ముద్దస్సిర్ ద్వారా ప్రవక్త పదవి లభించింది.

★11. ప్రశ్న : ప్రవక్త(స) యొక్క మహిమ ఏమిటి ?

జవాబు : ప్రవక్త(స) యొక్క మహిమ ఖుర్‌ఆన్. మానవులంతా కలసి కూడా ఇలాంటి ఒక్క సూరానైనా రచించి తేలేక పోయారు. అందరూ పండితులై, విద్వాంసులై, వివేకవంతులై, తెలివిగలవారైనప్పటికి ఖుర్‌ఆన్ మరియు దాన్ని అనుసరించే వారి పట్ల శత్రుత్వం కలిగి ఉన్నా దాన్ని అధిగమించలేక పోయారు. దీనికి అల్లాహ్ ఆదేశమే సాక్ష్యం:

وَإِنْ كُنْتُمْ فِي رَيْبٍ مِمَّا نَزَّلْنَا عَلَىٰ
عَبْدِنَا فَأْتُوا بِسُورَةٍ مِنْ مِثْلِهِ وَادْعُوا شُهَدَاءَكُمْ
مِنْ دُونِ اللَّهِ إِنْ كُنْتُمْ صَادِقِينَ

మేము మా దాసునిపై అవతరింప జేసిన గ్రంథం పట్ల అవునో కాదో అని మీకు సందేహం ఉన్నట్లయితే దాని వంటి ఒక్క సూరానైనా మీరు రచించి తీసుకురండి. మీసహచరులందరినీ పిలుచుకోండి ఒక్క ''అల్లాహ్'' తప్ప మరెవరి సహాయాన్నయినా పొందండి. మీరు సత్యవంతులే అయితే ఈ పని చేసి చూపించండి.(బఖరహ్ – 23)

మరోచోట అల్లాహ్ ఆదేశం ఇలా ఉంది :

قُلْ لَئِنِ اجْتَمَعَتِ الْإِنْسُ وَالْجِنُّ عَلَىٰ أَنْ يَأْتُوا بِمِثْلِ هَٰذَا
الْقُرْآنِ لَا يَأْتُونَ بِمِثْلِهِ وَلَوْ كَانَ بَعْضُهُمْ لِبَعْضٍ ظَهِيرًا

ఇలా అను ''ఒక వేళ మానవులు, జిన్నాతులు అందరూ కలిసి ఈ ఖుర్‌ఆన్ వంటి దానిని దేన్నయినా తీసుకువచ్చే ప్రయత్నం చేసినప్పటికీ తీసుకురాలేరు. వారందరూ పరస్పరం సహాయం చేసుకున్నప్పటికి.'' (బనీ ఇస్రాయీల్ – 88)

★12. ప్రశ్న : ప్రవక్త(స) దైవ దౌత్యానికి సాక్ష్యం ఏమిటి ?

జవాబు : ప్రవక్త(స) దైవ దౌత్యానికి అల్లాహ్ యొక్క ఈ ఆదేశమే సాక్ష్యం.

وَمَا مُحَمَّدٌ إِلَّا رَسُولٌ قَدْ خَلَتْ
مِنْ قَبْلِهِ الرُّسُلُ أَفَإِنْ مَاتَ أَوْ قُتِلَ انْقَلَبْتُمْ
عَلَىٰ أَعْقَابِكُمْ وَمَنْ يَنْقَلِبْ عَلَىٰ عَقِبَيْهِ فَلَنْ
يَضُرَّ اللَّهَ شَيْئًا وَسَيَجْزِي اللَّهُ الشَّاكِرِينَ



ముహమ్మద్(స) ఒక ప్రవక్త తప్ప మరేమీ కారు. అతనికి పూర్వం ఇంకా ఎందరో ప్రవక్తలు గతించారు. ఒక వేళ అతను మరణించినా లేదా హత్యచెయ్యబడినా మీరు వెన్ను చూపిమరలిపోతారా ? జ్ఞాపకం ఉంచుకోండి, మరలి పోయేవాడు అల్లాహ్‌కు ఏమాత్రం నష్టం కలిగించలేడు. కాని అల్లాహ్‌కు కృతజ్ఞత చూపేవారిని ఆయన తగు విధంగా సత్కరిస్తాడు. (ఆలిఇమ్రాన్ – 144)

మరోచోట అల్లాహ్ ఆదేశం :

مُحَمَّدٌ رَسُولُ اللَّهِ وَالَّذِينَ مَعَهُ أَشِدَّاءُ عَلَى
الْكُفَّارِ رُحَمَاءُ بَيْنَهُمْ تَرَاهُمْ رُكَّعًا سُجَّدًا

ముహమ్మద్ (స) అల్లాహ్ యొక్క ప్రవక్త. ఆయన అనుచరులు అవిశ్వాసులపట్ల కఠినంగా వ్యవహరిస్తారు, పరస్పరం కారుణ్యం తోవ్యవహరిస్తారు. నీవు వారిని రుకూలలో సజ్దాలలో చూస్తావు. (అల్‌ఫతహ్ – 29)

★13. ప్రశ్న : ముహమ్మద్(స) దైవ దౌత్యానికి సాక్షాధారాలేవి ?

జవాబు : ప్రవక్త(స) దైవ దౌత్యానికి సాక్షం అల్లాహ్ ఆదేశం :

مَا كَانَ مُحَمَّدٌ أَبَا أَحَدٍ مِنْ رِجَالِكُمْ وَلَٰكِنْ
رَسُولَ اللَّهِ وَخَاتَمَ النَّبِيِّينَ

ముహమ్మద్ (స) మీలోని పురుషు లెవరికీ తండ్రి కారు. అయితే ఆయన అల్లాహ్ ప్రవక్త, దైవప్రవక్తల పరంపరను సమాప్తం చేసేవారు. (అల్‌అహ్‌జాబ్ – 40)

ఈ వాక్యాలన్నీ ముహమ్మద్ (స) అల్లాహ్ పంపిన అంతిమ ప్రవక్త అని ధృవీకరిస్తున్నాయి.

★14. ప్రశ్న : ఏవిషయం ద్వారా ప్రవక్త(స) పంప బడ్డారు.

జవాబు : దాసులను అల్లాహ్‌నే ఆరాధించాలని ఆజ్ఞాపించేందుకు, అల్లాహ్‌కు ఎవరితో సాటికల్పించకూడదని వారించేందుకు పంపబడ్డారు.

అదే విధంగా ప్రజలను సృష్టితాల పూజ నుండి వారించడానికి పంపబడ్డారు. అవి దేవతలైనా, చెట్లు అయినా, రాళ్ళయినా. అల్లాహ్ ఆదేశించినట్లు :

وَمَآ اَرْسَلْنَا مِنْ قَبْلِكَ مِنْ رَّسُوْلٍ اِلَّا نُوْحِيْٓ اِلَيْهِ اَنَّهٗ لَآ اِلٰهَ اِلَّآ اَنَا فَاعْبُدُوْنِ

మేము నీకు పూర్వం ఏ ప్రవక్తను పంపినా, అతనికి వహీ ద్వారా, ''అల్లాహ్ తప్ప ఆరాధ్యుడు లేడు. కనుక మీరు నాకే దాస్యంచేయండి ''అనే విషయాన్నే ఆదేశించాము.

(అంబియా-25)

అల్లాహ్ ఆదేశం :

وَلَقَدْ بَعَثْنَا فِيْ كُلِّ اُمَّةٍ رَّسُوْلًا اَنِ اعْبُدُوا اللّٰهَ وَاجْتَنِبُوا الطَّاغُوْتَ

మేము ప్రతిజాతిలోనూ ఒక ప్రవక్తను పంపించాము. అతని ద్వారా అందరిని ''అల్లాహ్‌ను ఆరాధించండి మిథ్యా దైవాల ఆరాధనకు దూరంగా ఉండండి '' అనే హెచ్చరించాము. (అన్‌నహ్ల్-36)

మరోచోట ఈ విధంగా ఆదేశించబడింది :

وَسْـَٔلْ مَنْ اَرْسَلْنَا مِنْ قَبْلِكَ مِنْ رُّسُلِنَآ اَجَعَلْنَا مِنْ دُوْنِ الرَّحْمٰنِ اٰلِهَةً يُّعْبَدُوْنَ

నీకు పూర్వం మేము పంపిన ప్రవక్తలను గురించి అడిగి తెలుసుకో. మేము కరుణామయుని తప్ప ఇతర దైవాలను కూడా ఆరాధించమని నిర్దేశించామా ?'' అని. (అల్‌జుఖ్రుఫ్ 45)

మరో ఆదేశం ఈ విధంగా ఉంది :

وَمَا خَلَقْتُ الْجِنَّ وَالْاِنْسَ اِلَّا لِيَعْبُدُوْنِ

నేను జిన్నాతులనూ, మానవులనూ నా ఆరాధన కొరకు తప్ప మరి దేని కొరకు సృష్టించలేదు. (అజ్జారియాత్ - 56)



ఈవాక్యాల ద్వారా అల్లాహ్(త) సృష్టితాలన్నింటినీ తన ప్రార్థన కొరకే సృష్టించాడనీ, ఇంకా ప్రవక్తలను ఈవిషయాన్ని గురించే ఆదేశించమని పంపాడని స్పష్టమౌతుంది.

★15. ప్రశ్న : తౌహీదె రుబూబియత్ మరియు తౌహీదె ఉలూహియత్‌లో బేధమేమిటి ?

జవాబు : తౌహీదె రుబూబియత్‌కి సృష్టికర్త కార్యాలతో సంబంధం ఉంది. ఉదా : సృష్టించుట, ఆహారం ప్రసాదించుట, మరణం ప్రసాదించుట, జీవితం ప్రసాదించుట, వర్షం కురిపించుట, వృక్షజాలాన్ని పెంపొందింప జేయుట, విశ్వ కార్య కలాపాలను నెర వేర్చుట మొదలైనవి. తౌహీదె ఉలూహియత్‌కి దాసులతో సంబంధం ఉంది. ఉదా: వేడుకొనుట, భయపడుట, ఆశించుట, భారంవేయుట, మొక్కుబడులు చెల్లించుట, ప్రార్థించుట, మొదలైనవి.

★16. ప్రశ్న : అల్లాహ్‌కే ప్రత్యేక మయిన ఆరాధనలు ఏవి ?

జవాబు : కేవలం అల్లాహ్‌కే ప్రత్యేకమయిన ఆరాధనలు : ప్రార్థించుట, సహాయం అర్థించుట, ఫిర్యాదు చేయుట, జంతువులను అర్పించుట, మొక్కు బడులు చెల్లించుట, భయపడుట, ఆశించుట, భారంవేయుట, నమ్ముట, పశ్చాత్తాపపడుట, ప్రేమించుట, కోరుట, ప్రార్థించుట, ఆరాధించుట, రుకూ, సజ్దాలు చేయుట, నిస్సహాయతను ప్రదర్శించుట, గౌరవించుట మొదలైన వన్నీ తౌహీదె ఉలూహియత్ యొక్క ప్రత్యేకతలు.

★17. ప్రశ్న : అల్లాహ్ ఆదేశించిన ప్రధానమైన విషయం ఏది? అల్లాహ్ వారించిన ముఖ్యమైన విషయం ఏది ?

జవాబు : కేవలం అల్లాహ్‌నే ఆరాధించాలని ఆదేశించడం జరిగింది. ఇతరులను అల్లాకు సాటి కల్పించ కూడదని వారించబడింది.

అంటే అల్లాహ్ తోపాటు ఇతరులను వేడు కొనుట, అల్లాహ్‌కు మాత్రమే ప్రత్యేక మయిన ఆరాధనలను ఇతరుల కొరకు నెరవేర్చుట. ఈ విధంగా ఎవరు ప్రవర్తించినా అంటే అల్లాహ్ తప్ప ఇతరులను ఏవిధంగా ఆరాధించినా వారిని ఆరాధ్యునిగా స్వీకరించినట్టే, అల్లాహ్‌కు సాటి కల్పించినట్టే.

★18. ప్రశ్న : అవగాహన, ఆచరణ తప్పని సరియైన ఆ మూడు విషయాలేవి?

జవాబు : (1) అల్లాహ్‌యే మన సృష్టికర్త అని, ఆహార ప్రసాదకుడని ఇంకా ఆయన మనల్ని అనవసరంగా సృష్టించ లేదని, మన మార్గదర్శకత్వం కోసం ప్రవక్తలను పంపించాడని, ఎవరు ఆప్రవక్తను అనుసరిస్తే స్వర్గంలోకి ప్రవేశిస్తారు. ఎవరు నిరాకరిస్తే వారు నరకంలోనికి పోతారు, అని తెలుసుకోవాలి.

(2) అల్లాహ్(త) తన ఆరాధనలో ఇతరుల భాగస్వామ్యాన్ని ఎంత మాత్రం ఇష్టపడడు, వారుదైవదూతలైనా, దైవ ప్రవక్తలైనా సరే. అని తెలుసుకోవాలి.

(3) అల్లాహ్, ఆయన ప్రవక్తకు విధేయులైన వారు, అల్లాహ్ ఆయన ప్రవక్త శత్రువులతో స్నేహసంబంధాలు ఏర్పరచుకోవటం ఎంత మాత్రం ధర్మ సమ్మతం కాదు. వారు ఎంత సన్నిహితులైనా సరే.

★19. ప్రశ్న : అల్లాహ్ అంటే ఎవరు ?

జవాబు : అల్లాహ్ అంటే సమస్త సృష్టితాల ఆరాధనకు, పూజకు అర్హుడు.

★20. ప్రశ్న : అల్లాహ్(త) మిమ్మల్ని ఎందుకు సృష్టించాడు.?

జవాబు : అల్లాహ్(త) మనల్ని కేవలం తనను ఆరాధించటానికే సృష్టించాడు.

★21. ప్రశ్న : అల్లాహ్ ఆరాధన అంటే ఏమిటి ?

జవాబు : అల్లాహ్ ఆరాధన అంటే ఆయన ఏకత్వాన్ని స్వీకరించి ఆయనకు విధేయత చూపుతూ ఆజ్ఞాపాలన చేయాలి.



★22. ప్రశ్న : దీనికి సాక్షాధారాలేవి ?

జవాబు : దీనికి సాక్ష్యం అల్లాహ్ ఆదేశం :

وَمَا خَلَقْتُ الْجِنَّ وَالْإِنسَ إِلَّا لِيَعْبُدُونِ

నేను జిన్నాతులను, మానవులను నా ఆరాధన (అల్లాహ్) కొరకు తప్ప మరి దేన్ని గురించీ సృష్టించలేదు. (అజ్జారియాత్ - 56)

★23. ప్రశ్న : అల్లాహ్(త) మనపై విధించిన మొట్ట మొదటి బాధ్యత ఏమిటి?

జవాబు : అల్లాహ్‌ను విశ్వసించాలి. ఇతరులను తిరస్కరించాలి. దీనికి సాక్ష్యం అల్లాహ్ ఆదేశం :

لَا إِكْرَاهَ فِي الدِّينِ قَد تَّبَيَّنَ الرُّشْدُ
مِنَ الْغَيِّ فَمَن يَكْفُرْ بِالطَّاغُوتِ وَيُؤْمِن بِاللَّهِ
فَقَدِ اسْتَمْسَكَ بِالْعُرْوَةِ الْوُثْقَىٰ لَا انفِصَامَ لَهَا
وَاللَّهُ سَمِيعٌ عَلِيمٌ

ధర్మం విషయంలో ఎలాంటి నిర్బంధం కానీ, బలవంతంకానీ లేవు. సత్యం అసత్యం నుండి వేరు పరచబడింది. ఇక నుండి ''తాగూత్''ను తిరస్కరించి, అల్లాహ్‌ను విశ్వసించిన వాడు సుస్థిరమైన, ఎన్నటికీ విడిపోని ఆశ్రయంపొందినట్లే. అల్లాహ్ సర్వమూ వింటాడు. అన్నీ తెలిసినవాడు. (అల్ బఖర - 256)

★24. ప్రశ్న : ''అల్ ఉర్‌వతుల్‌వుస్‌ఖా'' దృఢమైన కంకణం అంటే ఏమిటి ?

జవాబు : దృఢమైన కంకణం అంటే ''లాయిలాహఇల్లల్లాహు''. లాయిలాహ'' అనేది తిరస్కారం. ''ఇల్లల్లాహు'' అనే ది స్వీకారం.

★25. ప్రశ్న : ఇక్కడ తిరస్కారం, స్వీకారం అంటే ఏమిటి ?

జవాబు : అల్లాహ్ తప్ప ఇతరుల ఆరాధనను తిరస్కరించుట, కేవలం అల్లాహ్‌కే ఆరాధనలన్నీ ప్రత్యేకించుట అని అర్థం.

★26. ప్రశ్న : దీనికి సాక్షాధారాలేవి ?

జవాబు : తిరస్కారానికి సాక్ష్యం అల్లాహ్ ఆదేశం :

وَاِذْ قَالَ اِبْرٰهِيْمُ لِاَبِيْهِ وَقَوْمِهٖٓ اِنَّنِيْ بَرَآءٌ مِّمَّا تَعْبُدُوْنَ

ఇబ్రాహీమ్ తన తండ్రికీ, తన జాతి వారికి ఇలా చెప్పాడు ''మీరు పూజిస్తున్న వాటితో నాకు ఎటువంటి సంబంధము లేదు.

(అల్‌జుఖ్రుఫ్ - 26)

అనుకూలంగా సాక్ష్యం అల్లాహ్ ఆదేశం :

اِلَّا الَّذِيْ فَطَرَنِيْ

నాసంబంధం కేవలం నన్ను సృష్టించిన అల్లాహ్ తోనే ఉంది.

(అల్‌జుఖ్రుఫ్ - 26)

★27. ప్రశ్న : తాగూత్ ఎన్నిరకాలు ?

జవాబు : తాగూత్ చాలారకాలున్నాయి వాటిలో ముఖ్యమైనవి అయిదు.

(1) బహిష్కరించబడిన ఇబ్లీసు.

(2) ఆరాధించబడేవాడు ఆరాధనపట్ల సంతోషించేవాడు.

(3) తనకు అగోచరజ్ఞానం కలదని ప్రకటించేవాడు.

(4) తనను ఆరాధించ మని ప్రజలను ఆహ్వానించేవాడు.

(5) దైవాదేశాలను చూసీచూడనట్లు ప్రవర్తించి ఇతర విషయాలను ఆదేశాలుగ్గా భావించేవాడు.

★28. ప్రశ్న : షహాదతైన్ తరువాత అన్నిటి కంటే ఉత్తమమైన కార్యం ఏది ?

జవాబు : షహాదతైన్ తరువాత అన్నిటికంటే ఉత్తమమైన కార్యం విధించబడిన అయిదు నమాజులు. వీటికి కొన్ని షరతులు ఉన్నాయి. కొన్ని నియమాలు ఉన్నాయి. కొన్ని విధులున్నాయి. అన్నిటికంటే ప్రధానమైన షరతు ఇస్లామ్. దీని తరువాత బుద్ధి, విచక్షణ, వుజూ, పరిశుభ్రత, మర్మాంగాన్ని కప్పు కొనుట, ఖిబ్లావైపు తిరుగుట, సమయం ఆసన్నమగుట, సంకల్పము.



నమాజ్‌కి 14 విధులు ఉన్నాయి. (1) శక్తి ఉంటే నిలబడుట, (2) తక్‌బీర్ తహ్‌రీమహ్ పలుకుట (3) సూరేఫాతిహా పఠించుట (4) రుకూచేయుట (5) రుకూ తరువాత ఖౌమహ్‌లో సరిగ్గా నిలబడుట (6) ఏడుభాగాల ద్వారా సజ్దా చేయుట (7) సజ్దా నుండి పూర్తిగా లేచుట, (8) రెండు సజ్దాలమధ్య కూర్చొనుట. (9) ఈ విధులన్నిటినీ వినయ విధేయతలతో పాటించుట, (10) విధుల నిర్వర్తనలో క్రమ శిక్షణను పాటించుట. (11) చివరి తషహ్హుద్ (12) తషహ్హుద్ కొరకు కూర్చొనుట (13) ప్రవక్త(స)పై దరూద్ పఠించుట (14) రెండువైపుల సలామ్ పలకాలి.

నమాజ్ యొక్క 8 విధులు :-

(1) తక్బీరెతహ్రీమ తరువాత తక్బీర్లన్నీ పలుకుట.

(2) ''రుకు''లో '' సుభహాన రబ్బియల్ అజీమ్'' పఠించుట

(3) ఇమామ్ మరియు ఒంటరివ్యక్తి

''సమిఅల్లాహు లిమన్‌హమిదహ్'' పలుకుట.

(4) ఇమామ్, ముఖ్తదీ, ఒంటరివ్యక్తి అందరూ '' రబ్బనావలకల్ హమ్ద్ పలుకుట. (5) సజ్దాలో ''సుబ్‌హానరబ్బియల్ ఆలా'' పలుకుట.

(6) రెండు సజ్దాల మధ్య ''రబ్బిగ్ ఫిర్‌లీ '' పలుకుట.

(7) మొదటి తషహ్హుద్

(8) మొదటి తషహ్హుద్ కొరకు కూర్చొనుట.

మిగతాదుఆలు, ఆచరణలు ప్రవక్త(స) సాంప్రదాయానికి చెందినవి.

★29. ప్రశ్న : అల్లాహ్(త) సృష్టితాలను మరణానంతరం సజీవపరుస్తాడా ? ఇంకా వారి సత్కార్య దుష్కార్యాలకు తగిన ప్రతి ఫలంవారికి ప్రసాదిస్తాడా ? ఇంకా విధేయులను స్వర్గంలో ప్రవేశింపజేస్తాడా? మరియు అవిశ్వాసులను, విగ్రహా రాధకులను నరకంలో విసిరి వేస్తాడా?

జవాబు : అవును అల్లాహ్(త) మానవులందరినీ మరణానంతరం తిరిగి లేపటం జరుగుతుంది, ప్రతి ఒక్కరికీ వారి కార్యాలకు అనుగుణంగా ప్రతి ఫలం ఇవ్వటం జరుగుతుంది.

అల్లాహ్ ఆదేశం దీనికి సాక్ష్యం :-

زَعَمَ الَّذِينَ كَفَرُوا أَن لَّن يُبْعَثُوا ۚ قُلْ بَلَىٰ وَرَبِّي لَتُبْعَثُنَّ ثُمَّ لَتُنَبَّؤُنَّ بِمَا عَمِلْتُمْ ۚ وَذَٰلِكَ عَلَى اللَّهِ يَسِيرٌ ۝

అవిశ్వాసులు తాము మరణించిన పిదప మళ్ళీ లేపబడటం అనేది ఎంత మాత్రం జరుగదు అని పెద్ద సవాలు విసిరారు. వారితో ఇలా అను. ''కాదు, నాప్రభువుసాక్షిగా ! మీరు తప్పకుండా లేపబడతారు. ఆపిమ్మట మీరు ఏమి చేసారో మీకు తప్పకుండా తెలియ జేయటం జరుగుతుంది. ఇది అల్లాహ్‌కు చాలాసులభం''. (అత్తగాబున్ - 7)

మరో చోట ఈ విధంగా ఆదేశించబడింది

مِنْهَا خَلَقْنَاكُمْ وَفِيهَا نُعِيدُكُمْ وَمِنْهَا نُخْرِجُكُمْ تَارَةً أُخْرَىٰ ۝

ఈ నేల నుండే మేము మిమ్మల్ని సృష్టించాము దానిలోనికే మేము మిమ్మల్ని తిరిగి తీసుకు పోతాము. దాని నుండే మిమ్మల్ని మళ్ళీ వెలువలకు తీస్తాము. (తాహా - 55)

ఇవేకాక ఖుర్ఆన్‌లో అనేక సాక్షాధారాలు ఉన్నాయి.

★30. ప్రశ్న : అల్లాహ్ తప్ప ఇతరుల కొరకు జంతువును జబహ్ చేసే వారిని ఎలా పరిగణించాలి ?

జవాబు : అల్లాహ్ తప్ప ఇతరుల కొరకు (సమర్పించే) జబహ్ చేసే వారు మార్గ భ్రష్టుడుగా, అవిశ్వాసిగా పరిగణించబడతాడు. ఆజంతువు ఎంత మాత్రం ధర్మ సమ్మతం కాదు ఎందుకంటే అందులో రెండులోపాలు ఉన్నాయి.

(1) ఇది మార్గ భ్రష్టుడు సమర్పించిన జంతువు ఇంకా మార్గ భ్రష్టుడిచే సమర్పించబడిన జంతువు ఏకగ్రీవంగా నిషేధించబడింది.

(2) ఇది ఇతరుల పేరున జబహ్ చేయబడింది. అల్లాహ్(త) దీన్ని నిషేధించాడు ఈ విధంగా ఉంది అల్లాహ్ ఆదేశం :-

قُل لَّا أَجِدُ فِي مَا أُوحِيَ إِلَيَّ مُحَرَّمًا عَلَىٰ طَاعِمٍ يَطْعَمُهُ إِلَّا أَن يَكُونَ مَيْتَةً أَوْ دَمًا مَّسْفُوحًا أَوْ لَحْمَ خِنزِيرٍ فَإِنَّهُ رِجْسٌ أَوْ فِسْقًا أُهِلَّ لِغَيْرِ اللَّهِ بِهِ ۚ

ప్రవక్తా ! వారితో ఇలా అను : నావద్దకు వచ్చిన దైవవాణిలో, తినేవాడి కొరకు ఏ వస్తువూ నిషేధించ బడినట్లు నాకు అనిపించదు, చచ్చిన జంతువు, రక్తము, పంది మాంసము, ఇది అపరిశుద్ధం గనుక, నిషేదించబడింది. లేదా ఫిస్ఖ్ అంటే ఇతరుల పేరజబహ్ చేయబడింది తప్ప. (అల్ అన్ ఆమ్ - 145)

★31. ప్రశ్న : సాటి (షిర్క్) కల్పించటం ఎన్నిరకాలు ?

జవాబు : **అల్లాహ్‌ను ఇతరులతో సాటి (షిర్క్) కల్పించుట అనేక రకాలున్నాయి.**

(1) మరణించిన వారిని వేడుకొనుట (2) వారిని మొరపెట్టుకొనుట (3) మరణించిన వారిని ఆరాధించుట, ఇవే షిర్క్ కిపునాదివంటివి. ఎందుకంటే మరణించిన వారి శక్తులన్నీ నశిస్తాయి. వాళ్ళ లాభనష్టాలు వాళ్ళ చేతుల్లో ఉండవు. ఇలాంటి వాడు ఇతరులకు ఏమిచెయ్యగలడు ? వీరిని మొరపెట్టుకున్నా, మధ్యవర్తిగా భావించినా ఎటువంటి లాభమూ ఉండదు ఆయితే సిఫారసు చేసే వారి గురించి, చేయబడే వారి గురించి బొత్తిగా అవగాహన లేదు. ఎందుకంటే అల్లాహ్ ఆజ్ఞ అవనిదే ఎవరి గురించి సిఫారసు చేయలేరు. అదేవిధంగా అల్లాహ్‌ను కోరిన వెంటనే సిఫారసు చేసే అనుమతికూడా లభించదు. సిఫారసు అనుమతి కేవలం విశ్వాసం ఆధారంగా లభిస్తుంది. ముష్రిక్ (అవిశ్వాసి)లో ఇది లేకపోవటంవల్ల సిఫారసు అనుమతి ఎంత మాత్రం లభించదు.

షిర్క్ రెండు రకాలు :-

(1) **షిర్క్ అక్బర్** :- దీనికి పాల్పడిన వాడు ఇస్లాం పరిధి నుండి తొలగి పోతాడు.

(2) **షిర్క్ అస్గర్** :- చూపుగోలు, ప్రదర్శించుట దీనికి పాల్పడినవాడు ఇస్లాం పరిధి నుండి తొలగడు.

★32. ప్రశ్న : నిఫాఖ్ (కపటం) అంటే ఏమిటి ? ఎన్ని విధాలు ?

జవాబు : నిఫాఖ్ రెండు విధాలు

(1) భావాత్మకమైన నిఫాఖ్ (కపటం) :- దీని గురించి అల్లాహ్(త) అనేక చోట్ల ప్రస్తావించాడు. ఇంకా ఇలాంటి కపటా కారుల కోసం నరకంలోని అన్నిటి కంటే నీచమైన స్థలాన్ని ప్రత్యేకించి ఉంచాడు.

(2) ఆచరణాత్మకమైన నిఫాఖ్ :- దీన్ని గురించి ప్రవక్త(స) ఈ కింది హదీసులో ప్రస్తావించారు :-

''اربع من كن فيه كان منافقا خالصا، ومن كانت فيه خصلة منهن كانت فيه خصلة من النفاق، حتى يدعها، اذا حدث كذب، واذا عاهد غدر، واذا خاصم فجر، واذا اوتمن خان" متفق عليه۔

ఈ నాలుగు గుణాలు ఏవ్యక్తిలో ఉంటే ఆవ్యక్తి సంపూర్ణ మునాఫిక్, ఇంకా ఏవ్యక్తిలో వీటిలో ఒకగుణం ఉంటుందో ఆవ్యక్తిలో నిఫాఖ్ గుణం ఉన్నట్లు. అయితే అతడు దాన్ని విసర్జించాలి. మాట్లాడుతే అసత్యం పలుకుతాడు. వాగ్దానం చేసి వాగ్దాన భంగం చేస్తాడు. వివాదానికి దిగితే తిడతాడు, అతని వద్ద ఏదైనా వస్తువు అమానతు ఉంచబడితే అందులో ద్రోహం తలపెడతాడు. (ముత్తఫఖున్ అలైహి) ప్రవక్త(స) ఇంకోవిధంగా ప్రవచించారు :-

"آية المنافق ثلاث : اذا حدث كذب، واذا وعد اخلف، واذا اوتمن خان،، متفق عليه

మునాఫిఖ్ (కపటాకారి)కి మూడు చిహ్నాలు ఉన్నాయి :- 1. మాట్లాడితే అసత్యం పలుకుతాడు, 2. వాగ్దానం చేసి వాగ్దాన భంగం చేస్తాడు, 3. బాధ్యత అప్పగిస్తే ద్రోహంచేస్తాడు.

<u>కొందరుపండితుల అభిప్రాయాలు :-</u> నిఫాఖ్ యొక్క ఈగుణం ఒక ముస్లింలో ఉండవచ్చు. కాని ఇది మనసులో నిలిచిపోతే, ఇంకా దీని గుణాలన్నీ కలిసి పోతే, ఇలాంటి వ్యక్తి ఇస్లాం పరిధి నుండి తొలగి పోవటం జరుగుతుంది.

తన్ను తాను ముస్లిం అనుకున్నా, నమాజ్ ఆచరించినా, రోజా పాటించినా సరే. ఎందుకంటే విశ్వాసం ఈనీచ గుణాలనుండి వారిస్తుంది. ఎవరిలోనైనా ఈ నీచ గుణాలు చోటు చేసుకొని అతను నీచ గుణాలు విసర్జించకపోతే ఇలాంటి వ్యక్తి ఖచ్చితంగా మునాఫిఖ్ (కపటాకారి) కాగలడు.

★33. ప్రశ్న : ఇస్లాం యొక్క రెండవ బాధ్యత ఏమిటి ?

జవాబు : ఇస్లాం యొక్క రెండవ బాధ్యత ఈమాన్ (విశ్వాసం)

★34. ప్రశ్న : ఈమాన్‌లో ఎన్ని స్థానాలు ఉన్నాయి ?

జవాబు : ఈమాన్ (విశ్వాసం)లో 70 కన్నా అధికస్థానాలు ఉన్నాయి అన్నిటికంటే గొప్పస్థానం

"لا اله الا الله"

''లాయిలాహాఇల్లల్లాహు'' ను నోటితో పలికి మనసుతో అంగీకరించాలి. మరియు అన్నిటి కంటే చిన్న స్థానం హానికరమైన వస్తువును మార్గంనుండి తొలగించడం సిగ్గు లజ్జ కూడా ఈమాన్ యొక్క భాగాలే.

★35. ప్రశ్న : ఈమాన్ ఎన్ని భాగాలు ?

జవాబు : **ఈమాన్‌లో ఆరు భాగాలున్నాయి.**

(1) అల్లాహ్‌ను విశ్వసించడం.

(2) దైవదూతలను విశ్వసించడం.

(3) దైవగ్రంధాలను విశ్వసించడం.

(4) దైవప్రవక్తలను విశ్వసించటం.

(5) తీర్పుదినాన్ని విశ్వసించటం.

(6) అదృష్ట దురదృష్టాలను విశ్వసించాలి.

★36. ప్రశ్న : ఇస్లాం యొక్క మూడవ స్థానం ఏమిటి ?

జవాబు : ఇస్లాం యొక్క ముడవ బాధ్యత ఇహ్‌సాన్. మీరు అల్లాహ్‌ను చూస్తున్నట్లు ప్రార్థించాలి. మీరు ఆయన్ని చూడ లేరని భావిస్తే మిమ్మల్ని ఆయన చూస్తున్నాడని భావించండి.

★37. ప్రశ్న : ప్రజలు లేపబడిన తర్వాత వారిని విచారించడం జరుగుతుందా? వారి కర్మలకు అనుగుణంగా వారికి ప్రతిఫలం ఇవ్వటం జరుగుతుందా ?

జవాబు : అవును. తప్పకుండా ప్రజలను విచారించడం జరుగుతుంది. వారి కర్మలకు అనుగుణంగా వారికి ప్రతిఫలం ఇవ్వటం జరుగుతుంది. అల్లాహ్ ఆదేశం :-

لِيَجْزِيَ الَّذِينَ
أَسَاءُوا بِمَا عَمِلُوا وَيَجْزِيَ الَّذِينَ أَحْسَنُوا بِالْحُسْنَى ۝

చెడు చేసే వారిని అల్లాహ్, శిక్షించేందుకు, సదాచరణ వైఖరి అవలంభించిన వారికి మంచి ప్రతిఫలం ప్రసాదించేందుకు.

(అన్నజ్మ్ - 31)

★38. ప్రశ్న : తిరిగి లేపబడటాన్ని తిరస్కరించిన వాడిని ఎలా పరిగణించాలి?

జవాబు : ఇలాంటి వ్యక్తి అవిశ్వాసి, దీనికి సాక్ష్యం అల్లాహ్ ఆదేశం :-

زَعَمَ ۝
الَّذِينَ كَفَرُوا أَن لَّن يُبْعَثُوا ۚ قُلْ بَلَىٰ وَرَبِّي
لَتُبْعَثُنَّ ثُمَّ لَتُنَبَّؤُنَّ بِمَا عَمِلْتُمْ ۚ وَذَٰلِكَ عَلَى
اللَّهِ يَسِيرٌ ۝

అవిశ్వాసులు తాము మరణించిన పిదప మళ్ళీ లేపబడటం అనేది ఎంత మాత్రం జరగదు అని ధీమాగా ఉండే వారు. వారితో ఇలా అను, ''కాదు, నా ప్రభువు సాక్షిగా ! మీరు తప్పకుండా లేపబడతారు. తరువాత మీరు ఏమి చేసారో మీకు తప్పకుండా తెలియజేయటం జరుగుతుంది. ఇది అల్లాహ్‌కు చాలా సులభం.

(అత్తగాబున్ - 8)



★39. ప్రశ్న : అల్లాహ్(త) అల్లాహ్ వైపు ఆహ్వానించే ఇతరుల ఆరాధన నుండి వారించే ప్రవక్తను పంపని జాతి ఏదైనా ఉందా ?

జవాబు : అల్లాహ్ ప్రవక్తను పంపని జాతి అంటు ఏదిలేదు. దీనికి సాక్ష్యం అల్లాహ్ ఆదేశం :-

وَلَقَدْ بَعَثْنَا فِي كُلِّ أُمَّةٍ رَّسُولًا أَنِ اعْبُدُوا اللَّهَ
وَاجْتَنِبُوا الطَّاغُوتَ ۚ

మేము ప్రతి జాతిలోనూ ఒక ప్రవక్తను పంపించాము. అతని. ద్వారా అందరికీ '' అల్లాహ్‌నే ఆరాధించండి. మిధ్యాదైవాల ఆరాధనకు దూరంగా ఉండండి '' అనే హెచ్చరించాము.

(అన్‌నహ్ల్ - 36)

★40. ప్రశ్న : తౌహీద్ ఎన్ని రకాలు ?

జవాబు : తౌహీద్ మూడు రకాలు.

(1) **తౌహీదెరుబూబియత్ :** దీన్ని మక్కా అవిశ్వాసులు కూడా అంగీకరించేవారు. అల్లాహ్ ఆదేశం :

قُلْ مَن يَرْزُقُكُم مِّنَ السَّمَاءِ وَ
الْأَرْضِ أَمَّن يَمْلِكُ السَّمْعَ وَالْأَبْصَارَ وَمَن
يُخْرِجُ الْحَيَّ مِنَ الْمَيِّتِ وَيُخْرِجُ الْمَيِّتَ مِنَ
الْحَيِّ وَمَن يُدَبِّرُ الْأَمْرَ ۚ فَسَيَقُولُونَ اللَّهُ ۚ فَقُلْ
أَفَلَا تَتَّقُونَ ۝

వారిని అడుగు : ఆకాశం నుండి భూమి నుండి మీకు ఉపాధినిచ్చే వాడు ఎవడు ? వినే శక్తి చూసే శక్తి ఎవరి ఆధీనంలో ఉన్నాయి? ప్రాణములేని దాని నుండి ప్రాణమున్న దానినీ, ప్రాణమున్న దాని నుండి ప్రాణములేని దానినీ వెలికితీసేవారు ఎవరు ? ఈ విశ్వ వ్యవస్థను నడుపుతున్న వారు ఎవరు ? అని అంటే వారు అల్లాహ్ ''అని తప్పకుండా అంటారు. ఇలా అను !'' అలాంటప్పుడు మీరు విధేయత చూపరెందుకు ?

(యూనుస్ - 31)

(2) **తౌహీదె ఉలూహియత్ :-** అంటే దాసుల ఆరాధన కేవలం అల్లాహ్ కే ప్రత్యేకం కావాలి అంటే ఆరాధనకు అర్హుడు. అరబ్బులు అల్లాహ్‌ను ఆరాధిస్తూ ఆయనతోపాటు పుణ్యాత్ములను, దైవదూతలను మొదలైన వారిని ఆరాధించే వారు. ఇంకా ఇది అల్లాహ్‌కు ఎంతో ఇష్టం ''అని,వీరు అల్లాహ్ వద్ద మా గురించి సిఫారను చేస్తారని అనే వారు.

(3) **తౌహీదె అస్మావ సిఫాత్ :-** అలాహ్(త) తన గురించి తెలిపిన నామములు, గుణములు లేదా ప్రవక్త(స) తెలిపినవి, అవన్నీ అల్లాహ్‌కే చెందినవని విశ్వసించాలి వాటిని వక్రీకరించ కూడదు లేదా వాటిని వ్యర్థంగా భావించ కూడదు లేదా వాటిని సృష్టించబడిన గుణాలుగా పరిగణించకూడదు. తౌహీదె అస్మావసిఫాత్‌ను అంగీకరించనంతవరకు తౌహీదెరుబూబియత్, తౌహీదె ఉలాహియత్ సరికావు.

★41. ప్రశ్న : అల్లాహ్ ఆజ్ఞాపాలన చేయటానికి మనం ఏంచేయాలి ?

జవాబు : **ఆజ్ఞాపాలన చేయటానికి 7 నియమాలు తప్పని సరి :-**
(1) దాన్ని గురించి జ్ఞానం (2) దానిపట్ల ప్రేమ (3) దాన్ని పాలించే దృఢనిశ్చియం (4) ఆచరణ (5) దాన్ని ఆచరించే పద్ధతి (ప్రవక్త సాంప్రదాయం) ద్వారా కేవలం అల్లాహ్ ప్రీతి కొరకు చేయాలి. (6) దాన్ని వ్యర్థ పరిచే విషయాలకు దూరంగా ఉండాలి. (7) దానిపై నిలకడగా ఉండాలి.

★42. ప్రశ్న : అల్లాహ్ ఏకత్వాన్ని గురించి ఆదేశించాడని, సాటి కల్పించటాన్ని వారించాడని తెలుసుకున్న వ్యక్తికి ఈ నిబంధనలు వర్తిసాయా ?

జవాబు : (1) చాలామందికి ఏకత్వం సత్యమని, సాటికల్పించటం అసత్యమని తెలుసు. అయినా దాన్ని వ్యతిరేకిస్తారు. దాన్ని గురించి పరిశీలించరు వారికి అల్లాహ్ వడ్డీని నిషేధించాడని కూడా తెలుసు. అయినా దాని వ్యాపారం చేస్తారు. దాన్ని గురించి తెలుసుకోడానికి ప్రయత్నించరు. వారికి అనాథల సొమ్ము అన్యాయంగా తినటం నిషేధం అని కూడా తెలుసు.



తెలిసినా అనాథల సొమ్మును అన్యాయంగా తినటానికి ప్రయత్నిస్తారు. దాని గురించి పరిశోధించరు.
(2) అల్లాహ్ అవతరింపజేసిన జీవిత విధానాన్ని దాని ఆదేశాలను ప్రేమించే వారిని అవిశ్వాసులుగా పరిగణించడం. ఇది ప్రవక్త(స) సాంప్రదాయం అని తెలిసి కూడా దాన్ని అసహ్యించుకోవటం.
(3) దాన్ని పాలించే ధృఢ నిశ్చయం, చాలామందికి అది తెల్సిసి ఉంటూ, వారు దాన్ని ప్రేమిస్తూ ఉంటారుకాని, ప్రాపంచిక వ్యామోహం వారిని ధృఢ నిశ్చయానికి దూరం చేస్తుంది.
(4) చాలామంది దీన్ని ఆచరించాలని నిర్ణయించు కుంటారు. ప్రారంభిస్తారు కాని ప్రజలు వారిని గౌరవిస్తున్నారని, ఆదరిస్తున్నారని తెలియగానే ఆచరించరు.
(5) చాలా ఆచరణల్లో ఏకాగ్రత ఉండదు. ఒక వేళ ఆచరణల్లో ఏకాగ్రత ఉన్నాఅవి ధర్మబద్ధంగా ఉండవు.
(6) పూర్వకాలపు పుణ్యాత్ములకు కర్మలు వ్యర్థమవుతాయనే భయం ఉండేది. దీనికి కారణం అల్లాహ్ ఆదేశం :-

أَن تَحْبَطَ أَعْمَالُكُمْ وَأَنتُمْ لَا تَشْعُرُونَ ۝

బహుశా మీరు చేసినదంతా మీకు తెలియకుండానే వ్యర్థమైపోవచ్చు.
(అల్‌హుజురాత్ - 2)

అయితే ఈ కాలంలో ఇలాంటి భయభీతులు కానరావు.
(7) సత్యం పలకడం మరియు చెడు చేయడంపట్ల భయం. పూర్వీకులు దీని పట్ల కూడా అప్రమత్తంగా ఉండేవారు.

★43. ప్రశ్న : కుఫ్ర్ (తిరస్కరించడం) అంటే అర్థం ఏమిటి ? ఎన్నిరకాలు ?

జవాబు : **కుఫ్ర్ రెండురకాలు :-**
(1) దీనికి పాల్పడినవాడు ఇస్లాం పరిధి నుండి తొలగిపోతాడు. దీన్ని కుఫ్ర్ అక్బర్ అంటారు. ఇవి ఐదురకాలు
(1) కుఫ్ర్ తక్‌జీబ్ :- అంటే అల్లాహ్ వాక్యాలను తిరస్కరించుట.

అల్లాహ్ పై అసత్యాలుపలుకుట, అల్లాహ్ ఆదేశం :-

وَمَنْ أَظْلَمُ مِمَّنِ افْتَرَىٰ عَلَى اللَّهِ
كَذِبًا أَوْ كَذَّبَ بِالْحَقِّ لَمَّا جَاءَهُ ۚ أَلَيْسَ فِي ....
جَهَنَّمَ مَثْوًى لِّلْكَافِرِينَ ۝

అల్లాహ్‌కు అసత్యం అంటగట్టేవాడి కంటే, సత్యాన్ని తన వద్దకు వచ్చిన తర్వాత కూడా తిరస్కరించిన వాడి కంటే మించిన దుర్మార్గు డెవడు ? ఇటువంటి అవిశ్వాసుల నివాసం నరకం కాదా? (అల్‌అన్‌కబూత్ - 68)

(2) అల్లాహ్ ఆదేశాలను వాటి ధృవీకరణ తర్వాత కూడా వాటిని తిరస్కరించుట, అహంకారం, అహంభావంవల్ల వాటిని నమ్మక పోవుట. అల్లాహ్ ఆదేశం :-

وَإِذْ
قُلْنَا لِلْمَلَائِكَةِ اسْجُدُوا لِآدَمَ فَسَجَدُوا إِلَّا إِبْلِيسَ ۚ أَبَىٰ
وَاسْتَكْبَرَ وَكَانَ مِنَ الْكَافِرِينَ ۝

మేము దైవ దూతలను ''మీరందరూ ఆదమ్‌కు తలవంచండి'' అని ఆజ్ఞాపించినపుడు వారందరూ తలవంచారు. ఇబ్లిస్ తప్ప. షైతాన్ ధిక్కారానికి, దురహంకారానికి గురయ్యాడు. అవిధేయుల్లో కలిసి పోయాడు. (అల్ బఖర - 34)

(3) అల్లాహ్ ఆదేశాల పట్ల అనుమానాలను వ్యక్తంచేయుట, ఇది ''కుఫ్రెజన్'' అనబడుతుంది. అల్లాహ్ ఆదేశం :-

وَدَخَلَ جَنَّتَهُ وَهُوَ ظَالِمٌ لِّنَفْسِهِ قَالَ مَا أَظُنُّ أَن تَبِيدَ هَٰذِهِ
أَبَدًا ۝ وَمَا أَظُنُّ السَّاعَةَ قَائِمَةً وَلَئِن رُّدِدتُّ إِلَىٰ رَبِّي لَأَجِدَنَّ خَيْرًا مِّنْهَا
مُنقَلَبًا ۝ قَالَ لَهُ صَاحِبُهُ وَهُوَ يُحَاوِرُهُ أَكَفَرْتَ بِالَّذِي خَلَقَكَ
مِن تُرَابٍ ثُمَّ مِن نُّطْفَةٍ ثُمَّ سَوَّاكَ رَجُلًا ۝ لَّٰكِنَّا هُوَ اللَّهُ رَبِّي وَلَا أُشْرِكُ
بِرَبِّي أَحَدًا ۝

తరువాత అతడు తనతోటలో ప్రవేశించాడు. తన్ను తాను అన్యాయం చేసేవాడై ఇలా ప్రకటించాడు. ఎన్నటికైనా ఈ సంపద నశిస్తుందని నేను భావించటంలేదు. ఎప్పటికైనా ప్రళయం వస్తుందని కూడా నాకు నమ్మకం లేదు. ఒకవేళ నేను నా ప్రభువు సన్నిధికి మరలింప బడినా దీని కంటే మహా ఉన్నతమైన స్థానాన్ని తప్పకుండా పొందుతాను. అప్పుడు అతని పొరుగు వాడు మాట్లాడుతూ అతనితో ఇలా అన్నాడు. ''నిన్ను మట్టితోనూ, తరువాత వీర్య బిందువుతోనూ పుట్టించి ఒక పరిపూర్ణ మానవునిగా తీర్చి దిద్దిన అల్లాహ్‌ను నీవు తిరస్కరిస్తున్నావా ? (అల్‌కహఫ్ - 35-38)

(4) అల్లాహ్ ఆదేశాలను తిరస్కరించుట. దీనికి సాక్ష్యం **అల్లాహ్ ఆదేశం :-**

وَالَّذِينَ كَفَرُوا عَمَّا أُنذِرُوا مُعْرِضُونَ ۝

ఈ అవిశ్వాసులను ఏ యదార్ధాన్ని గురించి హెచ్చరించ బడుతుంతో దానికి వారు విముఖులవుతున్నారు.

(అల్‌అహ్‌ఖాఫ్ - 3)

(5) కుఫ్రెనిఫాఖ్ అంటే విశ్వసించినట్లు నటించడం. అవిశ్వాస కార్యాలు చేయటం, దీనికి సాక్ష్యం అల్లాహ్ ఆదేశం :-

ذَٰلِكَ بِأَنَّهُمْ آمَنُوا ثُمَّ كَفَرُوا فَطُبِعَ عَلَىٰ قُلُوبِهِمْ فَهُمْ لَا يَفْقَهُونَ ۝

దీనికంతటికీ కారణం, వారు విశ్వసించిన తరువాత తిరస్కరించడమే, అందుకని వారి హృదయాలపై ముద్ర వేయబడింది. ఇక వారు దేనినీ అర్ధం చేసుకోరు.

(అల్‌మునాఫిఖూన్ - 3)

(2) దీనికి పాల్పడిన వాడు ఇస్లాం పరిధి నుండి తొలగడు. అల్లాహ్ అనుగ్రహాల పట్ల కృతఘ్నత చూపుతాడు. దీన్నే కుఫ్ర్ అస్‌గర్ అంటారు. అల్లాహ్ ఆదేశం :-

وَضَرَبَ اللَّهُ مَثَلًا قَرْيَةً كَانَتْ آمِنَةً مُّطْمَئِنَّةً يَأْتِيهَا
رِزْقُهَا رَغَدًا مِّن كُلِّ مَكَانٍ فَكَفَرَتْ بِأَنْعُمِ
اللَّهِ فَأَذَاقَهَا اللَّهُ لِبَاسَ الْجُوعِ وَالْخَوْفِ بِمَا كَانُوا يَصْنَعُونَ ۝

అల్లాహ్ ఒక పురానికి చెందిన ఉదాహరణ ఇచ్చాడు. ఆపురము శాంతి సుఖాలతో జీవితాన్ని గడుపుతూ ఉండేది. ప్రతి వైపు నుండీ దానికి ఆహారం పుష్కలంగా లభిస్తూఉండేది. అప్పుడు అది అల్లాహ్ కానుకలను తిరస్కరించడం ప్రారంభించింది. అప్పుడు అల్లాహ్ ఆపుర ప్రజలకు ఆకలి భయాలు కలిగించి అదే ఆపదల రూపంలో వారి కర్మల రుచిని చూపాడు. (అన్నహ్ల్ - 112)

ఇంకోచోట అల్లాహ్ ఇలా ఆదేశించాడు. :-

إِنَّ الْإِنسَانَ لَظَلُومٌ كَفَّارٌ ﴿٣٤﴾

నిస్సందేహంగా మానవుడు నీతి లేనివాడు, కృతఘ్నుడు.

(ఇబ్రాహీమ్ - 34)

★44. ప్రశ్న : షిర్క్ (అల్లాహ్‌కు సాటి కల్పించటం) అంటే ఏమిటి ? ఎన్నిరకాలు?

జవాబు : తౌహీద్‌కి (ఏకదైవారాధన) వ్యతిరేకం షిర్క్ (సాటి కల్పించటం).

**షిర్క్ మూడు రకాలు :-**

(1) షిర్కె అక్బర్ (2) షిర్కె అస్గర్ (3) షిర్కె ఖఫీ

(1) షిర్కె అక్బర్, ఇవి నాలుగు రకాలు.

(1) అల్లాహ్‌ను ప్రార్థించినప్పుడు ఇతరులను ఆయనకు సాటి కల్పించటం. అల్లాహ్ ఆదేశం :-

فَإِذَا رَكِبُوا فِي الْفُلْكِ دَعَوُا اللَّهَ مُخْلِصِينَ لَهُ
الدِّينَ فَلَمَّا نَجَّاهُمْ إِلَى الْبَرِّ إِذَا هُمْ يُشْرِكُونَ

వారుపడవలోకి ఎక్కినపుడు ధర్మాన్ని ఆయనకే ప్రత్యేకించి ఏకాగ్రతతో వేడుకుంటారు. తరువాత ఆయన వారిని రక్షించి నేలపైకి తీసుకురాగానే అకస్మాత్తుగా వారు ఆయనకు సాటి కల్పిస్తారు. (అల్అన్‌కబూత్ - 65)

(2) సంకల్పంలో, ఉద్దేశంలో, అల్లాహ్‌కు సాటి కల్పించుట.

అల్లాహ్ ఆదేశం :-

مَن كَانَ يُرِيدُ الْحَيَوٰةَ الدُّنْيَا وَزِينَتَهَا نُوَفِّ
إِلَيْهِمْ أَعْمَالَهُمْ فِيهَا وَهُمْ فِيهَا لَا يُبْخَسُونَ ﴿١٥﴾
أُولَٰئِكَ الَّذِينَ لَيْسَ لَهُمْ فِي الْآخِرَةِ إِلَّا النَّارُ
وَحَبِطَ مَا صَنَعُوا فِيهَا وَبَاطِلٌ مَّا كَانُوا يَعْمَلُونَ ﴿١٦﴾

కేవలం ప్రాపంచిక జీవితాన్నీ, దాని ఆకర్షణలనూ కోరుకునే వారి సత్కార్యాలకు పూర్తి ప్రతిఫలాన్ని మేవము వారికి ఇక్కడే ఇచ్చివేస్తాము. ఇందులో వారికి ఎటువంటి కొరత రానివ్వము. అయితే పరలోకంలో ఇటువంటి వారికి నిప్పు తప్ప మరేమీ లభించదు. వారు ప్రపంచంలో చేసినదంతా వ్యర్థమయిందనీ ఇంకా, వారు ఆచరించినదంతా మిధ్యగా మిగులుతుంది.

(హూద్ - 15,16)

(3) విధేయతలో ఆజ్ఞా పాలనలో ఇతరుల్ని అల్లాహ్‌కు సాటి కల్పించుట.

అల్లాహ్ ఆదేశం :-

اتَّخَذُوا أَحْبَارَهُمْ وَرُهْبَانَهُمْ أَرْبَابًا مِّن دُونِ اللَّهِ وَالْمَسِيحَ ابْنَ مَرْيَمَ
وَمَا أُمِرُوا إِلَّا لِيَعْبُدُوا إِلَٰهًا وَاحِدًا ۖ لَّا إِلَٰهَ إِلَّا هُوَ ۚ سُبْحَانَهُ عَمَّا يُشْرِكُونَ ﴿٣١﴾

వారు అల్లాహ్‌ను వదలి తమ పండితులను తమ సన్యాసులను తమ ప్రభువులుగా నిర్ణయించుకున్నారు. అదే విధంగా 'మర్యమ్' కుమారుడైన మసీహ్‌ను కూడా. వాస్తవానికి ఒకే ఒక్క ఆరాధ్యుని తప్ప ఆరాధనకు అర్హుడైన వాడెవడూ లేడు. ఆయన పరిశుద్ధుడు. వారిసాటి కల్పించటానికి ఆయన అతీతుడు. (అత్తౌబహ్ - 31)

(4) ప్రేమలో అల్లాహ్‌కు ఇతరుల్ని సాటి కల్పించుట.

అల్లాహ్ ఆదేశం :-

وَمِنَ النَّاسِ مَن يَتَّخِذُ مِن
دُونِ اللَّهِ أَندَادًا يُحِبُّونَهُمْ كَحُبِّ اللَّهِ ۖ وَالَّذِينَ
آمَنُوا أَشَدُّ حُبًّا لِّلَّهِ ۗ وَلَوْ يَرَى الَّذِينَ ظَلَمُوا إِذْ يَرَوْنَ
الْعَذَابَ أَنَّ الْقُوَّةَ لِلَّهِ جَمِيعًا وَأَنَّ اللَّهَ شَدِيدُ الْعَذَابِ ﴿١٦٥﴾

కొందరు అల్లాహ్‌ను వదలి ఇతరులను భాగస్వాములుగా భావిస్తున్నారు వారు అల్లాహ్ పట్ల ఉండవలసిన ప్రేమతో వారిని ప్రేమిస్తున్నారు. అయితే విశ్వాసులు అందరి కంటే అధికంగా అల్లాహ్‌నే ఆరాధిస్తారు. సర్వశక్తులూ, సర్వాధికారాలూ అల్లాహ్ గుప్పెట్లో ఉన్నాయని, ఇంకా శిక్షించటంలో కూడా ఆయన చాలా కఠినుడు అనీ ఈ దుర్మార్గులకు కఠిన శిక్షను ప్రత్యక్షంగా చూసిన తరువాత బోధపడే బదులు, ఇప్పుడే బోధపడితే ఎంత బాగుంటుంది ? (అల్‌బఖరహ్ - 165)

(2) షిర్క్‌లోని రెండవరకం ''షిర్కె అస్గర్'' (చిన్న షిర్క్) పేరు ప్రతిష్ఠల కోసం, చూపుగోలు మొదలైనవి. అల్లాహ్ ఆదేశం :-

فَمَنْ كَانَ يَرْجُوا لِقَاءَ رَبِّهِ فَلْيَعْمَلْ
عَمَلًا صَالِحًا وَّلَا يُشْرِكْ بِعِبَادَةِ رَبِّهِ أَحَدًا

కనుక తన ప్రభువును కలుసుకోగోరే వారు సత్కార్యాలు చేయాలి. తన అల్లాహ్ ప్రార్థనలో ఇతరులను అల్లాహ్‌కు సాటి కల్పించకూడదు''. (అల్‌కహఫ్ - 110)

(3) షిర్క్‌లో మూడవరకం ''షిర్కె ఖఫీ'' (గుప్తమైనషిర్క్), దీన్ని గురించి ప్రవక్త(స) ఇలా ప్రవచించారు :-

"الشرك فى هذه الامة اخفى من دبيب النمل على الصفاة
السوداء فى ظلمة الليل".

ఈ అనుచర సంఘంలో షిర్కెఖఫీ'' గాఢాంధకారమైన చీకటి రాత్రిలోనల్లని రాతిపై చీమ నడవటం కంటే గుప్తంగా ఉంటుంది.

★45. ప్రశ్న : విధి వ్రాత అంటే ఏమిటి ? ఎవరితరపు నుండి సంభవిస్తుంది ?

జవాబు : మానవుని జాతకం అది అల్లాహ్ తరపు నుండి సంభవిస్తుంది.

★46. ప్రశ్న : అదృష్టం అయినా దురదృష్టం అయినా 'అల్లాహ్' తరపు నుండే సంభవిస్తుందా?



జవాబు : అదృష్టం, దురదృష్టం అంటే లాభమైనా, నష్టమైనా అల్లాహ్ తరపు నుండే సంభవిస్తాయి అలీ(ర) ఇలా ఉల్లేఖిస్తున్నారు. మేము బఖీలో ఒక వ్యక్తి అంతిమ కార్యక్రమంలో పాల్గొన్నాము. ప్రవక్త(స) వచ్చి కూర్చున్నారు. మేము కూడా ఆయన చుట్టూ కూర్చున్నాము. ఆయన చేతిలో ఒక బెత్తం ఉండేది. దానితో ప్రవక్త(స) నేలపై త్రవ్వసాగారు. ఇంకాఇలా అన్నారు

"مامنكم من احد ،مامن نفس منفوسة،الاوقدكتب الله
مكانها فى الجنة والنار ،والا قدكتبت شقية او سعيدة".

అల్లాహ్(త) ప్రతి ఒక్కరి స్థానాన్ని స్వర్గం లేదా నరకంలో నిర్ణయించి ఉన్నాడు. ఇంకా వారి అదృష్టాన్నీ, దురద్రుష్టాన్నీ కూడా వ్రాయడం జరిగింది. అది విని ఒకవ్యక్తి ఇలా అన్నాడు:- మనం విధి వ్రాతపై భారంవేసి ఆచరణను వదలి వేయవచ్చా? అప్పుడు ప్రవక్త(స) ఇలా అన్నారు :-

"من كان من اهل السعادة فسيصير الى عمل اهل السعادة،ومن كان
من اهل الشقاوة فسيصير الى عمل اهل الشقاوة".

అదృష్టవంతుడు సన్మార్గాన్ని అనుసరిస్తాడు. దురదృష్టవంతుడు వక్రమార్గాన్నీ అనురిస్తాడు. ఆతరువాత ప్రవక్త(స) ఈ వాక్యాలను పఠించారు.

فَأَمَّا مَنْ أَعْطَىٰ وَاتَّقَىٰ ۝ وَصَدَّقَ بِالْحُسْنَىٰ ۝ فَسَنُيَسِّرُهُ لِلْيُسْرَىٰ ۝ وَ
أَمَّا مَنْ بَخِلَ وَاسْتَغْنَىٰ ۝ وَكَذَّبَ بِالْحُسْنَىٰ ۝ فَسَنُيَسِّرُهُ
لِلْعُسْرَىٰ ۝

కనుక (దైవమార్గంలో) ధనాన్ని ఖర్చు చేసినవాడు, దైవ అవిధేయతకు భయపడిన వాడు, సత్యవచనాన్ని ధృవీకరించినవాడు. అతనికి మేము సన్మార్గంలోనడి చేందుకు సౌకర్యాన్ని కలుగ జేస్తాము. మరి పిసినారి తనం వహించిన వాడిని, నిర్లక్ష్య వైఖరి అవలంభించిన వాడిని, అంతే కాక మంచిని తిరస్కరించిన వాడిని మేము కఠిన మార్గంలో నడి చేందుకు సౌకర్యాన్ని కలుగజేస్తాము. (అల్లైల్ - 5-10)

హదీసులో ఇలా ఉంది :

"واعملو فكل ميسر،اما اهل الشقاوة فيسيرون نعمل :
اهل الشقاوة،واما اهل السعادة فييسرون لعمل اهل السعادة".

ఆచరిస్తూ ఉండండి ప్రతి వ్యక్తికి మార్గం సులభతరం చేయబడింది. పాపాత్ములకు పాపాల మార్గం, పుణ్యాత్ములకు పుణ్యకార్యాల మార్గం లభిస్తుంది. ఆ తరువాత ప్రవక్త(స) ఈ వాక్యాన్ని పఠించారు.

★47. ప్రశ్న : ''లాయిలాహఇల్లల్లాహ్'' అంటే ఏమిటి ?

జవాబు : అల్లాహ్ తప్పఇతరులెవ్వరూ ఆరాధ్యులు కారు అని అర్థం. అల్లాహ్ ఆదేశం. నీ ప్రభువు స్పష్టంగా ఆదేశించాడు ఏమనగా మీరు అల్లాహ్‌ను తప్ప ఇతరులను పూజించ కూడదు.

★48. ప్రశ్న : అల్లాహ్ దాసుల పై విధించిన మొట్టమొదటి విషయం ఏది ?

జవాబు : అల్లాహ్(త) దాసులపై మొట్టమొదట విధించిన విషయం ఆరాధన మనం కేవలం అల్లాహ్ నే ఆరాధించాలి. అయన్ని తప్ప మరెవ్వరినీ ఆరాధించరాదు.

وَاَنَّ الْمَسٰجِدَ لِلّٰهِ فَلَا تَدْعُوْا مَعَ اللّٰهِ اَحَدًا ۝

నిస్సందేహంగా మస్జిదులు అల్లాహ్ కొరకే ప్రత్యేకించ బడ్డాయి. కనుక అల్లాహ్‌తో పాటు ఇతరులెవ్వరినీ ఆరాధించకండి.
(అల్‌జిన్న్ - 18)

★49. ప్రశ్న : సహనం, ఓర్పు అంటే ఏమిటి ? కృతజ్ఞత అంటే ఏమిటి ?

జవాబు : సత్యమార్గంలో వచ్చే కష్టాలను, నష్టాలను భరిస్తూ నిలకడగా ఉండుటను సహనం, ఓర్పు అంటారు. దైవానుగ్రహాలను, వరాలను పొందుతూ, దైవ ఆదేశాలను పాటించటాన్ని కృతజ్ఞత అంటారు.



★50. ప్రశ్న : మీరు మమ్మల్ని దేన్ని గురించి హితబోధ చేస్తారు ?

జవాబు : నేను మిమ్మల్ని ఏకదైవరాధనను అర్థం చేసుకోమని, దానికి సంబంధించిన పుస్తకాలు చదవమని హితబోధచేస్తాను. ఎందుకంటే మీకు ప్రవక్త(స) తెచ్చిన ఏకదైవారాధన అర్థము అయింది. ప్రవక్త(స) నిషేధించిన షిర్క్‌ను గురించి కూడ మీరు తెలుసుకోగలరు. ఖుర్ఆన్‌లో అల్లాహ్(త) షిర్క్‌కు పాల్పడినవాడిని క్షమించనని నాకు సాటి కల్పించిన వారికి స్వర్గం నిషేధించబడిందని, షిర్క్‌కు పాల్పడిన వారి సత్కార్యాలన్నీ వ్యర్థం అవుతాయని హెచ్చరించి ఉన్నాడు, మంచి అనేది కేవలం ప్రవక్త(స) ఏకదైవారాధనలోనే ఉంది దీని ద్వారానే ఒకవ్యక్తి ముస్లిం అవుతాడు అల్లాహ్‌కు సాటి కల్పించటానికీ, అల్లాకు సాటి కల్పించే వారికి దూరంగా ఉంటాడు. అన్నిటి కంటే ముందు మీరు ప్రవక్త(స) తెచ్చిన ధర్మపథంవైపు మరలాలి. ఇది కేవలం అల్లాహ్ తరఫు నుండి అవతరించబడింది. ప్రవక్త(స) అల్లాహ్ సాన్నిహిత్యాన్ని, స్వర్గాన్ని పొందే మార్గాలన్నీ వివరంగా తెలియజేసారు. అదే విధంగా అల్లాహ్‌కు దూరం చేసే విషయాల పట్ల, నరకంలోనికి తీసుకొని పోయే మార్గాలన్నిటి గురించి హెచ్చరించి ఉన్నారు. దీని ద్వారా అల్లాహ్(త) తీర్పు దినం ఎ.కు తన బాధ్యతను నిర్వర్తించి ఉన్నారు. అల్లాహ్(త) ప్రవక్తల గురించి, ముహమ్మద్(స) గురించి ఇలా పేర్కొన్నారు:

اِنَّآ اَوْحَيْنَآ اِلَيْكَ كَمَآ اَوْحَيْنَآ اِلٰى نُوْحٍ وَّ النَّبِيّٖنَ مِنْۢ بَعْدِهٖ ۚ
وَاَوْحَيْنَآ اِلٰٓى اِبْرٰهِيْمَ وَاِسْمٰعِيْلَ وَاِسْحٰقَ وَيَعْقُوْبَ
وَالْاَسْبَاطِ وَعِيْسٰى وَاَيُّوْبَ وَيُوْنُسَ وَهٰرُوْنَ
وَسُلَيْمٰنَ ۚ وَاٰتَيْنَا دَاوٗدَ زَبُوْرًا ۚ ۝ وَرُسُلًا قَدْ
قَصَصْنٰهُمْ عَلَيْكَ مِنْ قَبْلُ وَرُسُلًا لَّمْ نَقْصُصْهُمْ
عَلَيْكَ ۭ وَكَلَّمَ اللّٰهُ مُوْسٰى تَكْلِيْمًا ۚ ۝ رُسُلًا
مُّبَشِّرِيْنَ وَمُنْذِرِيْنَ لِئَلَّا يَكُوْنَ لِلنَّاسِ عَلَى اللّٰهِ
حُجَّةٌۢ بَعْدَ الرُّسُلِ ۭ وَكَانَ اللّٰهُ عَزِيْزًا حَكِيْمًا ۝

ప్రవక్తా ! మేము నీ వైపునకు వహీని పంపాము. నూహ్ వైపునకు ఆయన తరువాత ప్రవక్తల వైపునకు పంపినట్లు. మేము ఇబ్రాహీమ్, ఇస్మాయీల్, ఇస్హాఖ్, యాఖూబ్, యాఖూబ్ సంతతి, ఈసా, అయ్యూబ్, యూనుస్, హారూన్, సులైమానుల వైపునకు వహీని పంపాము. మేము దావూద్‌కు 'జబూర్'ను ప్రసాదించాము. మేము ఇంతకు ముందు నీతో ప్రస్తావించిన ప్రవక్తల వైపునకు కూడ వహీని పంపాము. నీతో ప్రస్తావించని ప్రవక్తల వైపునకు కూడ వహీని పంపాము. ఇంకా **అల్లాహ్**(త) మూసాతో ప్రత్యక్షంగా మాట్లాడాడు. ఈ ప్రవక్తలందరూ శుభవార్తను ఇచ్చేవారుగా, హెచ్చరించే వారుగా పంపబడ్డారు. ఈ ప్రవక్తలు పంపబడిన తర్వాత, అల్లాహ్‌కు వ్యతిరేకంగా వాదించటానికి ప్రజల వద్ద ఏ సాకూ మిగలకూడదని. ఏది ఏమైనా అల్లాహ్‌యే ఆధిక్యంగలవాడు, మహా వివేకవంతుడు.

(అన్నిసా - 163-165)

అందువల్లే '**అల్లాహ్**' తరుపు నుండి తెచ్చిన అన్నిటి కంటే గొప్ప విషయం, ప్రజలను ఆదేశించిన అన్నిటి కంటే మొట్టమొదటి విషయం కేవలం అల్లాహ్ ఆరాధన మాత్రమే. అల్లాహ్ ఆదేశం:-

يَٰٓأَيُّهَا ٱلْمُدَّثِّرُ ۝١ قُمْ فَأَنذِرْ ۝٢ وَرَبَّكَ فَكَبِّرْ ۝٣

ఓ దుప్పటికప్పుకొని పడుకున్న వాడా ! లే, లేచి హెచ్చరించు నీ ప్రభువు ఘనతను చాటి చెప్పు. (అల్‌ముద్దస్సిర్ 1-3)
అంటే కేవలం అల్లాహ్ గొప్పతనాన్నే చాటాలి. ఆయునకు ఇతరులను సాటి కల్పించరాదు.

ఇదే అన్నిటి కంటే ప్రధానమైన పునాది. దీని కోసమే అల్లాహ్(త) మానవులందరినీ సృష్టించాడు. అల్లాహ్ ఆదేశం :-

وَمَا خَلَقْتُ ٱلْجِنَّ وَٱلْإِنسَ إِلَّا لِيَعْبُدُونِ ۝



నేను జిన్నాతులనూ, మానవులనూ, నాఆరాధన కొరకే సృష్టించాను. (అజ్జారియాత్ - 56)
ఈ కారణంగానే ప్రవక్తలను పంపించటం జరిగింది. గ్రంధాలను అవతరింపజేయటం జరిగింది. అల్లాహ్ ఆదేశం :-

وَلَقَدْ بَعَثْنَا
فِى كُلِّ أُمَّةٍ رَّسُولًا أَنِ ٱعْبُدُوا۟ ٱللَّهَ وَٱجْتَنِبُوا۟
ٱلطَّٰغُوتَ

మేము ప్రతి జాతిలోనూ ఒక ప్రవక్తను ప్రభవింప జేసాము. అతని ద్వారా అందరినీ ''అల్లాహ్‌ను ఆరాధించండి, చిల్లర దైవాల ఆరాధనకు దూరంగా ఉండండని హెచ్చరించాము.

(అన్నహ్ల్ - 36)

ఈకారణంగానే కొందరు ముస్లిములయ్యారు. మరికొందరు అవిశ్వాసులు అయ్యారు. విశ్వాసిగా, ముస్లింగా మరణించిన వ్యక్తి స్వర్గంలో ప్రవేశిస్తాడు. అవిశ్వాసిగా మరణించిన వ్యక్తి మరణానాంతరం నరకంలో ప్రవేశిస్తాడు. ఎందుకంటే ప్రార్ధనలన్నింటినీ అల్లాహ్‌కే అంకితం చేయాలి. ఆయున్నే వేడుకోవాలి. ఆయనకే భయపడాలి. ఆయనపైనే పూర్తి నమ్మకం ఉండాలి.

وصلى الله تعالى على نبينا محمد وعلى آله وصحبه اجمعين.

★★★★★